క్లుప్తంగా

ఉచిత కంటి ఆపరేషన్లు



పండ్లు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 13 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం ఆపరేషన్లు చేయించుకున్న వారికి పండ్లు, రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్‌రాయ్, ఉంద్రు వరలక్ష్మి, మరికంటి రాంగోపాల్, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

వేంసూరు: జూలై 2న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని పొంగులేటి అభిమానులు తెలిపారు. ఆదివారం మండలంలోని పర్లపాడులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేరతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మంపాటి రాఘవరెడ్డి, కనమతరెడ్డి రంగారెడ్డి, కారుమంచి ప్రసాద్, భీమిరెడ్డి చెన్నకేశవరెడ్డి, గంధ్ర నరోత్తమరెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మందడపు సురేష్‌కు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను ఆదివారం అందజేశారు. దీనిని తాళ్లూరి రవీంద్ర, ఐఈడీ కృష్ణారావు, గొరబోయిన కృష్ణలు వితరణ చేయడంతో.. సురేష్‌కు సర్పంచ్ నాగేంద్రమ్మ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ కోయిన్ని శంకరరావు, ఉపాధ్యాయుడు చిలుకూరి వీరస్వామి, అటెండర్ కృష్ణ పాల్గొన్నారు.

గ్రామదేవతలకు పూజలు

ఏన్కూరు: వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ.. మండలంలోని మహిళలు ఆదివారం గ్రామ దేవతలకు పూజలు చేశారు. ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళలు ముత్యాలమ్మ, బొడ్రాయి, మైసమ్మలకు బిందెలతో నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణ గుప్తా సేవలు మరువలేనివి

మధిర: నారాయణ గుప్తా సేవలు మరువలేవని రిటైర్డ్ ఎంపీడీఓ నాగేశ్వరరావు మధిర సేవా సమితి అధ్యక్షుడు ప్రసాదరావు అన్నారు. స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం నారాయణ గుప్తా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధిర విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా.. ఆయన సొంత స్థలాలను అభివృద్ధి పనులకు విరాళంగా అందించారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనరసింహారావు, రమణగుప్తా, మల్లిఖార్జునరావు, మధిర రంగస్థలం కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలగవరంలో విగ్రహాల ఆవిష్కరణ

తల్లాడ: మండలంలోని తెలగవరం గ్రామంలో సోమవారం బాబు జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తారని ఎమ్మెస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరుకానున్నారని తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలన్నారు.

28న ఆలయ భూములకు వేలం

కల్లూరు: కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన కల్లూరులోని 14.11 ఎకరాల భూమిని కౌలు కోసం వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ ప్రసాద్, దేవాలయ కమిటీ చైర్మెన్ గుర్రం శ్రీనివాసరావులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు దేవాలయం ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. 13 ఎకరాల తరి భూమికి రూ.60 వేలు, 1.11 ఎకరం బీడు భూమికి రూ.2 వేలు డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 81795 36850ను సంప్రదించాలని కోరారు.

'తాటిపూడి'లో అన్నీ సమస్యలే..

- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ..
- డంపింగ్ యార్డులు ఉన్నా ఫలితం శూన్యం
- బహిరంగ ప్రదేశాల్లో చెత్తను డంప్ చేస్తున్న వైనం
- మిషన్ భగీరథ గేట్ వాల్వ్ లీక్‌తో ఆందోళన
- పట్టించుకోని పాలకులు, అధికారులు



తాటిపూడి గ్రామ వ్యూ



నిరుపయోగంగా ఉన్న డంపింగ్‌యార్డు



గేటు వాల్వ్ లీకవడంతో వృథాగా పోతున్న నీరు

వైరారూరల్: పల్లెల్లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తున్నామని పాలకులు, అధికారులు డంబికాలు పలుకుతున్నా.. వాస్తవాలు మరోలా ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అవగాహన లోపం వలన ఎక్కడ గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు వెంటాడుతున్నాయి. ఒక వైపు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మించిన పాలకుల పనితీరు వలన బహిరంగ ప్రదేశాల్లో చెత్తను డంప్ చేస్తుండడం శోచనీయం.

పాడి రైతులకు తప్పని ఇక్కట్లు..

వైరా మండల కేంద్రానికి తాటిపూడి గ్రామ పంచాయతీ సుమారు ఐదు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ గ్రామంలో అధికంగా వ్యవసాయ కూలీలు, పాడి రైతులు ఉన్నారు. గన్నవరంలోని పశువైద్యశాఖ సబ్‌సెంటర్‌లో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ లేనందున.. తాటిపూడిలో విధులు నిర్వహిస్తున్న సురేష్‌ను గన్నవరంకు అడిషనల్ డిప్యూటేషన్‌పై పంపించారు. ఈ క్రమంలో తాటిపూడిలో మూడు రోజులు, గన్నవరంలో మూడు రోజులు విధులు నిర్వహిస్తున్న క్రమంలో.. పాడిరైతులకు పశువైద్యం అందని ద్రాక్షాలా మారింది. మూగజీవాలు రోగాల భారీన పడిన సమయంలో వైద్యుడు లేకపోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా తాటిపూడి సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న అటెండర్ కూడా మధిర మండలంలోని కంభంపాడుకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో వారంలో మూడు రోజుల తాటిపూడిలోని పశువైద్యశాఖ సబ్‌సెంటర్‌కు తాళాలు వేసి ఉంటుంది. ఇక్కడ పాము, కుక్క కాటులకు మందులు లేనందున ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త డంప్..

రాష్ట్ర ప్రభుత్వం తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువులు తయారీ కోసం ప్రతీ పంచాయతీలో రూ.లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసింది. ప్రతి రోజు పంచాయతీ ట్రాక్టర్లు ఇళ్లల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్‌యార్డులో డంప్ చేయాలి. కానీ తాటిపూడిలో పంచాయతీ సిబ్బంది సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో వేయకుండా గ్రామ శివారులోని కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో వేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదేటమని ప్రశ్నిస్తే రైతులు డంపింగ్‌యార్డు చెత్తను వేస్తే నిప్పు పెడుతున్నారని అందుకే బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్నామని కహానీలు చెబుతున్నారు. పాలకవర్గం నిర్లక్ష్యం వలన ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్‌యార్డు నిరుపయోగం దర్శనమిస్తున్నాయి.

మిషన్‌భగీరథ గేటు వాల్వ్ లీకుతో ఇక్కట్లు..

రాష్ట్రీయ రహదారికి పక్కనే ఉన్న మిషన్ భగీరథ గేటు వాల్వ్ గత కొన్ని నెలల క్రితం లీకుకు గురైంది. దీంతో తాగునీరు సరఫరా చేస్తున్న ప్రతీసారి వందల లీటర్ల నీరు వృథా అవుతూ గేటు వాల్వ్ ప్రదేశం చెరువును తలపిస్తుంది. పలుమార్లు సమస్యను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం. వర్షాలు కూడా పడుతున్నందున నీరు కలుషితమై రోగాల భారీన పడకముందే అధికారులు మరమ్మతులు చేయించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ..

తాటిపూడి పంచాయతీలో సుమారు 50 శాతం సీసీ రోడ్లు ఉన్నప్పటికీ డ్రెయినేజీ వ్యవస్థ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. పలు కాలనీల్లో డ్రెయినేజీలు లేకపోవడంతో వర్షపు నీరు ఇంటిముందు నిలిచి దోమలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు రోగాలభారీన పడే ప్రమాదముంది. అంతే కాకుండా ఎస్సీ కాలనీలో చేతిపంపు ఏళ్లతరబడి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి తాటిపూడిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇక్కట్లు తప్పడం లేదు..



మూగజీవాలకు సకాలంలో సరైన వైద్యం అందక తీవ్ర ఇక్కట్లు పడుతున్నాం. ఇటీవల అనారోగ్యానికి గురైన గేదెను పశువైద్యశాలకు తీసుకెళ్తే ఆ సబ్‌సెంటర్ మూసి ఉంది. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించాల్సి పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ అత్యవసర సమయంలో వైద్యం అందడం కష్టమే.. మాలాంటి పాడి రైతుల సౌకర్యార్థం అధికారులు పశువైద్యశాలలో నిత్యం వైద్యుడు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

– చిత్తారు కృష్ణ, పాడిరైతు, తాటిపూడి

పట్టించుకోవడం లేదు..



గత కొన్ని నెలల నుంచి తాటిపూడిలోని మా ఇంటి ముందు ఉన్న మిషన్ భగీరథ గేటు వాల్వు లీకవుతుంది. నిత్యం తాగునీటి సరఫరా చేసే సమయంలో వందల లీటర్ల నీరు వృథాగా పోయి ఇంటి ముందు చెరువును తలపిస్తుంది. దీంతో దోమలు సైతం వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో తాగు నీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి గేటు వాల్వుకు తక్షణమే మరమ్మతులు చేయించాలి.

– కటకం రమేష్, తాటిపూడి

సమష్టి కృషితోనే విజయం సాధ్యం



హెచ్ఎం ప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: సమష్టి కృషితోనే ఏ రంగంలోనైనా విజయం సాధ్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం పాతసెంటర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రసాద్, రాజశ్రీదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులపై నమ్మకంతోనే విద్యార్థులను వారి తల్లిదండ్రులు పాఠశాలకు పంపిస్తారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నక్కా రాజేశ్వరరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోత్కూరి మధు, రంగారావు, చల్లగుళ్ల నర్సింహారావు, దండు ఆదినారాయణ, మల్లూరు అంకమరాజు, గార్లపాటి రామకృష్ణ, అయ్యదేవర శేషగిరిరావు, దారా ఏసురత్నం, రమణమూర్తి, కిరణ్, డాక్టర్ కొనకళ్ల సుధారాణి, పీఎల్ ప్రసాద్, జాగృతి సాగర్, దొడ్డా కృష్ణయ్య, మధుసూదనాచారి, రత్నాకర్, శ్రీకాంత్, పవన్, ఎం.వెంకటేశ్వరరావు, ఎం.సాంబశివరావు, వై.పురుషోత్తం, దుర్గాప్రసాద్, రాజు, కేశవరెడ్డి, ప్రకాశరావు, యుగంధర్, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బోనమెత్తిన మహిళలు



భీక్యాతండాలో బోనాలతో వస్తున్న మహిళలు

కారేపల్లి: మండలంలోని భీక్యాతండా గ్రామంలో గ్రామస్తులు బోనాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ అజ్మీర అరుణ, గ్రామ పెద్దలు బిచ్యా నాయక్‌ల ఆధ్వర్యంలో గ్రామ మహిళలు బోనాలతో ప్రదర్శనగా వెళ్లి ముత్యాలమ్మకు సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేష్, గ్రామ పెద్దలు అజ్మీర వీరన్న, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బాలపేటలో..

తల్లాడ: మడలంలోని బాలపేట గ్రామంలో ముత్యాలమ్మ గుడి 16 రోజుల పండుగ సందర్భంగా సోమవారం బోణాలు సమర్పించారు. అనంతరం పసుపు, కుంకుమతో తల్లికి పూజలు చేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఫాదర్ జగదీష్ పాల్

తల్లాడ: మండలలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం 300 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కారుణ్య సొసైటీ సర్వీస్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో తల్లాడ సొసైటీ అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్, కార్యదర్శి ఝాన్సీ, బాలరెడ్డి, జీవీఆర్, పద్మ, నరేష్, తిరపతమ్మ, సంతోష్, రాజు, నరసింహారావు పాల్గొన్నారు.

ములుగుమాడు గ్రామంలో..

ఎర్రుపాలెం: మండలంలోని ములుగుమాడు గ్రామంలోని 40 మంది పేద విద్యార్థులకు బనిగండ్లపాడు సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిల్స్ వితరణ చేశారు. వీటిని ఆదివారం బనిగండ్లపాడు ఎలోహిమ్ చర్చి ఫాదర్ జగదీష్ పాల్ విద్యార్థులకు అందించారు.

ధన్యజీవి వెంకట్రామయ్య



సంస్మరణ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నెట్టెం రఘురాం

బోనకల్: టీడీపీ సీనియర్ నాయకుడు, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వల్లంకొండ వెంకట్రామయ్య ధన్యజీవి అని మాజీ మంత్రి నెట్టెం రఘురాం అన్నారు. మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో వల్లంకొండ వెంకట్రామయ్య సంస్మరణ సభ యూటీఎఫ్ జిల్లా నాయకుడు రాంబాబు అధ్యక్షత ఆదివారం జరిగింది. ఈ సంస్మరణ సభ కార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కోటేశ్వరావు, జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజ్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సుదర్శన్‌రావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనాదం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటుగా ఏపీ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్‌లో పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, హరీష్, సర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్ వీరభద్రం, ఎంపీటీసీ సునీత, టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్యతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

రూ.10 కోట్లు కేటాయించాలి

తల్లాడ: మండలంలోని తెలగవరం గ్రామంలో ఆదివారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోదుగు ఆశీర్వాదం మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమకారుల కృషి ఉందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.పదికోట్లు నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బోడా శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీవీ రెడ్డి



టీవీ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న భట్టి

మధిర: మధిర పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు టీవీ రెడ్డి ఆదివారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భట్టి సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న పాదయాత్ర శిబిరానికి వెళ్లిన టీవీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా అప్పారావు, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పారుపల్లి విజయ్ కుమార్, కోనా ధనికుమార్ తదితరులు ఉన్నారు.

గడప గడపకూ బీజేపీ

సత్తుపల్లిరూరల్: కేంద్రంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గడప గడపకూ బీజేపీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు పిలుపునిచ్చారు. సత్తుపల్లిలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్‌మిశ్రా, నియోజకవర్గ కన్వీనర్ బి.వీరంరాజు, బాలకృష్ణారెడ్డి, పాలకొల్లు శ్రీను, నాగస్వామి, రాంబాబు, నర్సింహారావు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రి డాక్టర్ రాజారావుకు సత్కారం

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి గ్రామానికి చెందిన హైద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పొట్టపింజర రాజారావు ఆదివారం ఆయన స్వగ్రామానికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత జాగృతి మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాబురావుతో పాటు పలువురు గ్రామస్తులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మళ్లీ కేసీఆర్ పాలనే రావాలి



వైరా: విద్యార్థిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: మన పిల్లల భవిష్యత్తు కోసం మళ్లీ సీఎం కేసీఆర్ పాలన మరోసారి రావాలని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. వైరాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(గుట్టమీద బడి)లో చదివి గురుకులాల్లో సీటు సాధించిన 40 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను కూడా ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్ది.. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా కార్పొరేట్ విద్యనందిస్తుందన్నారు. విద్యకోసం కోట్లు ఖర్చుచేశారని, అన్ని కులాలకు గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశ కమిటీ సభ్యుడు కృష్ణార్జునరావు, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం భాస్కర్, ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

పార్టీ ప్రమాద బీమా చెక్కు పంపిణీ..

కొణిజర్ల: మండలంలోని కొణిజర్లలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీను కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బీమా రూ.2 లక్షల చెక్కును వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ఆదివారం మృతుని భార్య కోటమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, నాయకులు వెంకటేశ్వర్లు(బాబు), శ్రీనివాసరావు, మౌలానా, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

ఎర్రుపాలెం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భీమవరం గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేకూరే సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, సామినేని హనుమంతరావు, శీలం శ్రీనివాసరెడ్డి, కోట కృష్ణయ్య, కోలా వెంకటేశ్వరరావు, సుందరరావు, వేమిరెడ్డి గోపిరెడ్డి, సామినేని సంతోష్, గుర్రాల కృష్ణారెడ్డి, యరమల గోపాలరెడ్డి, ఐలూరి తిరుపతిరెడ్డి, మండడపు వెంకటేశ్వరరావు, యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్, కంచర్ల వెంకటనర్సయ్య, కోట ఆదాం, కోట జక్రయ్య, తదితరులు ఉన్నారు.

బీజేపీకి లొంగిపోయిన కేసీఆర్..



గ్రామంలో పర్యటిస్తున్న మాజీమంత్రి సంభాని

కల్లూరురూరల్: అవినీతిలో నిండా కూరుకుపోయిన కేసీఆర్ తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి బీజేపీకి లొంగిపోయారని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కల్లూరు మండలంలోని తెలగవరం, మర్లపాడు గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, పీసీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, మోహన్‌రావు, రామారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాజిరి శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: అర్హులైన పేదలందరికీ తక్షణమే ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సదాశివునిపేట గ్రామంలో రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, ముత్తిని శ్రీను, మహేశ్వరి, పద్మ, మామిళ్ల వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యావతి, నాగలక్ష్మి, కోటమర్తి కృష్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న బుర్రి ప్రసాద్

బోనకల్: మండలంలోని జానకీపురం గ్రామంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో అవినీతి కారణంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతూ.. అధికారంలోకి వచ్చిన బీజేపీ అవినీతికి పల్పడుతున్నారని తెలిపారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ సంస్థలతో ప్రతిపక్షాలపై దాడులు చేపిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ శిక్షణా తరగతులలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రసాద్ నాయకులు కోటేశ్వరావు, సౌభాగ్యం, నాగేశ్వరరావు, పంతు, నరేష్, శ్రీను, వెంకటరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

ఫొటోగ్రాపర్ కుటుంబానికి..



చెక్కు అందిస్తున్న ఎస్సై రామారావు

కారేపల్లి: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఫొటో గ్రాఫర్‌కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని గోవింద్‌తండాకు చెందిన నాగేశ్వరరావు కుటుంబానికి ఫొటోగ్రాఫర్‌ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.1.55 లక్షల చెక్కును కారేపల్లి ఎస్సై రామారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. తమ తోటి ఫొటోగ్రాఫర్‌కు అండగా నిలిచిన ఆ సంఘ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్, మండల అధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా అధ్యక్షులు నాగరాజు, దేవర, ఎండీ రియాజ్, నరసింహారావు, వెంకట్, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, ఉస్మాన్, రఘునాథపాలెం, బాలాజీ, అనీల్, వీరన్న, శంకర్, ప్రశాంత్, లక్ష్మణ్, ప్రేమ్, కన్ని తదితరులు పాల్గొన్నారు.

పేద క్రీడాకారుడికి..

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుడు పీట్ల గోపికి మహబూబాబాద్ జిల్లా ఎన్నికల విభాగం తహసీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి ఆదివారం రూ.6 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నిరుపేద క్రీడాకారుడికి సాయం చేయాలనుకునే దాతలు 7207192253 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబానికి..



నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ అజయ్‌కుమార్

కల్లూరురూరల్: మండలం పెద్దకోరుకొండిలో ఐ.కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి చెందిన అన్నపూర్ణ, కృష్ణవేణిలకు జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్‌కుమార్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, బారిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహారావు

మధిర: వెయ్యి కోట్ల నిధులతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు ప్రభుత్వాన్ని కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఐదేళ్లు గడిచిందన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ పల్లపోతు ప్రసాద్ రావు, వనమా కిరణ్, దాచేపల్లి ముత్యాలరావు, మాధవరపు నాగేశ్వరరావు, మిర్యాల వెంకటరమణ గుప్తా, పుల్లఖండం సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.